www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 260 | బుధవారం | 02, జులై 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## మన హక్కుల కోసం
# కేంద్రంపై పోరాటం చేయాలి

- నాకు సీమ రొయ్యల పులుసుతో పనిలేదు.. తెలంగాణ హక్కులతోనే పని
- నికర జలాల కేటాయింపు ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు అభ్యంతరాలు ఎందుకు?
- మీరు కూడా ముందుకొచ్చి సహకరించాలి కదా ఏపీ సీఎం గారు?
- కిషన్ రెడ్డి ఎందుకు ఈ విషయంలో బాధ్యత తీసుకోరు?
- కిషన్ రెడ్డి మాట్లాడే ప్రతి మాట కేటీఆర్ ఆఫీస్ నుంచే వస్తుంది
- అసలు ఈ రాచపుండు సృష్టించిందే కేసీఆర్
- కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతుల పట్ల కేసీఆర్, హరీష్ మరణశాసనం రాశారు
- రెండురోజులు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెడదాం
- ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,జులై1 (వార్త వేదిక సూర్య):** నీళ్లకు నాగరికతకు ఎంత సంబంధం ఉందో.. నీళ్లకు తెలంగాణ ప్రజలకు అంతే సంబంధం ఉంది. మిగతా విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నా.. నీళ్ల విషయంలో తెలంగాణ ప్రజలందరికీ ఏకాభిప్రాయం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వంలో కెసీఆర్, హరీష్ సాగునీటి మంత్రులుగా ఉన్నారు. నిర్లక్ష్యమో.., అహంకారమో తెలియదు కానీ వారు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు గుదిబండగా మారాయి. రాష్ట్ర విభజన సందర్భంలో నీళ్ల విషయంలో వివాదాలలు తలెత్తుతాయని మన్మోహన్ సింగ్ రివర్ మేనేజ్మెంట్ బోర్డును ఏర్పాటు చేశారు.

18 జూన్ 2015లో సమావేశంలో తెలంగాణ ప్రాంతానికి మరణశాసనం రాసి నీటి కేటాయింపులపై కెసీఆర్, హరీష్ సంతకాలు పెట్టి వచ్చారు. కల్వకుర్తి, పాలమూరు, ఎస్ఎల్బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి నిర్మాణాలను ఆనాటి ప్రభుత్వం పూర్తి చేయలేదు. దీంతో తెలంగాణకు 299 టీఎంసీలను వాడుకోలేకపోయాం. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వల్లే ఆ నీటిని తెలంగాణ వాడుకోలేకపోయింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచన చేయలేదు. కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతుల పట్ల కేసీఆర్, హరీష్ మరణశాసనం రాశారు.గోదావరి బేసిన్ లో 1486 టీఎంసీలు ఉంటే 968 టీఎంసీలు తెలంగాణకు 518 టీఎంసీలు

మిగతా 2లో..

## కెసిఆర్ హయాంలోనే
# బనకచర్లకు శ్రీకారం

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

**హైదరాబాద్, జులై1 (వార్త వేదిక సూర్య):** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు

వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం

మిగతా 2లో..




## మృతుల కుటుంబాలకు
# రూ.కోటి నష్టపరిహారం

- తీవ్రంగా గాయపడిన వారికి రూ. 10 లక్షలు
- పాక్షికంగా గాయపడినవారికి రూ.5 లక్షలు
- సిగాచి ఫార్మా సందర్శించిన ముఖ్యమంత్రి
- పరిశ్రమలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష
- ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనాస్థలి వద్ద మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**సంగారెడ్డి,జులై1 (వార్త వేదిక సూర్య):** భారీ అగ్ని ప్రమాదం సంభవించిన ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు.భారీ అగ్ని ప్రమాదం

మిగతా 2లో..



## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో
# ప్రైవేటుకు ప్రోత్సాహం

- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ,జులై 1(వార్త వేదిక సూర్య):** పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు

మిగతా 2లో..

## తెలంగాణ రైజింగ్ - 2047
# లక్ష్యం దిశగా సమాయత్తం

- సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ
- లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన

**హైదరాబాద్,జులై 1(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మిషన్ కర్మయోగి' అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారీలో నైపుణ్యాభివృద్ధి

మిగతా 2లో..





## ఇందిరమ్మ రాజ్యంతో
# మళ్లీ పాతరోజులు

- యూరియా కోసం రైతుల పడిగాపులు: కెటిఆర్

**హైదరాబాద్,జులై 1(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ఆనాటి రోజులు తిరిగి తెచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.యూరియా కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో రైతులు, మహిళలు బారులు తీరారని పేర్కొన్నారు. ఈ మేరకు యూరియా కోసం వందలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్న వీడియోను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.మ ఇళుకూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తి నోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం అత్యంత దుర్మార్గం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కొడంగల్లో రెడ్డికుంటని పూడ్చి మహల్ కట్టవచ్చు, ఆయన అన్న తిరుపతి రెడ్డికి దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో ఇల్లు ఉండవచ్చు, రెవిన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలసులు కట్టవచ్చు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చెరువు నడుమ గెస్ట్ హౌస్ కట్టవచ్చు, కేవీపీ లాంటి పెద్దలు చెరువు బఫర్‌లో గెస్ట్ హౌసులు కట్టుకోవచ్చు?పెద్ద బిల్డర్లు సిఎంకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్స్ కట్టుకోవచ్చు, కానీ సిఎం రేవంత్ రెడ్డికి, హైడ్రాకు ఇవేవి కనబడవు అని మండి పడ్డారు. బుల్డోడర్‌రాజ్, కాంగ్రెస్ ఫెయిల్డ్ తెలంగాణ హ్యాష్ ట్యాగ్‌తో కెటిఆర్ ట్వీట్ చేశారు.

## నీళ్లు ఫామ్ హౌజ్‌కు..
# నిధులు కెసిఆర్‌కు

- కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం
- మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది
- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



**నిజామాబాద్,జులై 1(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జ్ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్

మిగతా 2లో..

## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

- గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి



**హైదరాబాద్,జులై1(వార్త వేదిక సూర్య):** ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం

మిగతా 2లో..



# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

- దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జులై 1(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని

మిగతా 2లో..

# తెలంగాణ ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలకు సిద్ధం

- కలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తా....
- బీజేపీని అధికారంలోకి తీసుకొస్తా
- యువకులారా...మహిళలారా... బీజేపీలోకి రండి
- బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రరావు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** నేను పేరుకే అధ్యక్షుడిని.... నేనెప్పటికీ కార్యకర్తను... మీ సేవకుడినే.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు... ఉమ్మడి ఏపీలో జనసంఘ్ అభ్యర్థి పోటీచేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి... కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు




చేసుకుంటున్నామని చెప్పారని తెలంగాణ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఎన్.రామచంద్రరావు తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం రామచంద్రరావు మాట్లాడారు. ఆయన ఇంకా, ఏమన్నారంటే.. ఇయాళ అదే ఉత్సాహంతో ఈరోజు తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నాం. పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డాం. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే... ఎంతో మంది కార్యకర్తల, నాయకులు త్యాగాలున్నాయి. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# తెలంగాణ ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉంది. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాలవల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ... సిద్ధాంత బలమున్న పార్టీ. కలిసికట్టుగా గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాం. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.

నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే... తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే. యువకులారా...మహిళలారా... బీజేపీలోకి రండి. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయ్. తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు.. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తా... బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ వర్సిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.

స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడదాం.. మీకు దమ్ముంటే... నేరుగా ఎదురుగా పోరాడదాం రండి.. మీరు దమ్ములేని పిరికిపందలు కాబట్టే వెనుకుండి ఫేక్ న్యూస్ ట్రోల్ చేస్తున్నారు. నేను క్రిమినల్ లాయర్ ను.... ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడను. రామచంద్రరావు సౌమ్యుడు కాదు... ఏబీవీపీగా ఉన్నప్పుడే జైలుకు వెళ్లొచ్చినోడిని.. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నోడిని... కాళ్లు, చేతులు విరగ్గొట్టుకున్నా సిద్ధాంతాన్ని వీడకుండా పనిచేసినోడిని.. నేను సౌమ్యుడినే..యుద్ధంలోకి దిగితే యోధుడినే... కత్తి దూయడంలో ముందుంటా... విద్యార్థులు, న్యాయవాదులతో, పేదల పక్షాన న్యాయ పోరాటం చేసినోడిని.. ఇకపై తెలంగాణ ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలకు సిద్ధం.. కలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తా.... బీజేపీని అధికారంలోకి తీసుకొస్తా..

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి)

భూభారతి పోర్టల్‌లో నమోదు పక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు.దాదాపు అర్థ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజనంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

# పాశమైలారంలో 13 మృతదేహాల గుర్తింపు

## డిఎన్ఎ అనంతరం శవాల అప్పగింత

## మృతుల కుటుంబాలకు తక్షణం లక్ష అందచేత

పటాన్‌చెరు,జులై 1(వార్త వేదిక సూర్య):
పాశమైలారం ఘటనలో మృతిచెందిన కార్మికుల కుటుంబీకులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించింది. ఈ ప్రమాదంలో 36 మంది మృతిచెందగా.. 13 మందిని గుర్తించారు. వారి మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రూ.లక్ష చొప్పున తక్షణ సాయాన్ని అందజేశారు. క్షతగాత్రులకు 50వేలు అందించారు. అయితే ఇది తాత్కాలిక తక్షణ సాయంగా ఇసెం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఇదిలావుంటే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువులోని ప్రభుత్వ ఆస్పత్రిలో మార్చురీలో హృదయవిదారక దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. పటాన్‌చెరువు సర్కారు దవాఖానలోని మార్చురీలో ఉన్న మృతదేహాలు చూసి కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఏ మృతదేహం ఎవరిదో తెలియక మార్చురీ దగ్గర కార్మికుల కుటుంబాలు ఎదురు చూసాయి. డీఎన్ఏ రిపోర్ట్ వచ్చిన తర్వాత వైద్య శాఖ అధికారులు మృతదేహాలను బంధువులకు అప్పగించారు. అయితే, ఇప్పటి వరకు పటాన్ చెరువు మార్చురీలో గుర్తించిన మృతదేహాలకు డాక్టర్లు పోస్టుమార్టం పూర్తి చేశారు.

కాగా, పోస్టుమార్టం పూర్తి అయిన 11 మంది మృతదేహాలను కుటుంబ సభ్యులకు అధికారులు అప్పగించారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు నలుగురు ఉండగా తెలంగాణకు చెందిన వారు ఒకరు.. ఒరిస్సా కు చెందిన వారు ముగ్గురు, బీహార్ కు చెందిన వారు ఇద్దరు ఉన్నారు.





# మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా పరిశ్రమ ఆవరణ లో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాద నికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమ లలో జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిరంతరం అధికారుల బృందం పరిశ్రమలను తనిఖీ చేయాలని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యంతో కలిసి రూ.కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో మృతి కుటుంబీకులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం కలిసి రూ .కోటి రూపాయలు , తీవ్రంగా గాయపడిన కార్మికులకు రూ.10 లక్షల రూపాయలు, స్వల్పంగా గాయపడిన కార్మికుల కు రూ.5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. తక్షణ సహాయంగా మృతుల కుటుంబ సభ్యులకు రూ లక్ష రూపాయలు ,క్షతగాత్రులకు ,రూ.50 వేల రూపాయలు అందజేయాలని స్థానిక కలెక్టర్ కు ఆదేశించినట్లు తెలిపారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే క్షతగాత్రు లను మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆసుపత్రులకు తరలించాలని వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా చేర్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందినగాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రమాదంలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కు ఆదేశించారు. అనంతరం ప్రమాదంలో గాయపడి పటాన్చెరు లోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ ఐ డి సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, రాష్ట్రస్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలోనే

# బనకచర్లకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

# మన హక్కుల కోసం కేంద్రంపై పోరాటం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రాకు కేటాయించారు.
తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కెసిఆర్ ధనదహంతో రీ ఇంజనీరింగ్ పేరుతో ఊరు పేరు అంచనాలు మార్చారు. లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టుతో 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చారు. బనకచర్లపై కేసీఆర్, హరీష్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇలా అబద్ధాలు చెప్పడంవల్లే ఆ పార్టీ అధికారం కోల్పోయింది. ఎంపీ ఎన్ని కల్లో డిపాజిట్లు కోల్పోయింది.. ఇప్పుడు అభ్యర్థులే దొరకని పరిస్థితి. ఇది నదుల పునరుజ్జీవనం కోసం కాదు బీఆరెస్ పునరుజ్జీవనం కోసం వారు మాట్లాడుతున్నారు.అందుకే కేసీఆర్ అండ్ కో బనకచర్లను ఒక భూతంగా చిత్రీకరిం చాలని క్షుద్ర రాజకీయాలు, కుట్రలు చేస్తుంద్రు. 3 వేల టీఎంసీలు వరద జలాలు ఉన్నాయని కేసీఆర్‌కు ఏ దేవుడు చెప్పిండో కానీ.. చంద్రబాబు దీన్ని అదనుగా తీసు కున్నారు. అసలు ఈ రాచపుండు సృష్టించిందే కేసీఆర్. చంద్రబాబు ప్రపోజల్ కు కొనసాగింపుగా ఇదే ప్రజా భవన్ లో జగన్ కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి, కెసిఆర్ గోదావరి జలాలు తీసుకుపొమ్మన్నారు.

మా ఇంటికొస్తే ఏం తెస్తావ్.. మీ ఇంటికొస్తే ఏం ఇస్తావ్ అనే విధానంతో వారు ముందుకెళ్లారు.గోదావరి బేసిన్ లో తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయినతరువాతే మిగులు జలాల లెక్క తేలుతుంది. మిగులు, వరద జలాల లెక్క తేలాలంటే ఇరు రాష్ట్రాలు చర్చించుకోవాలి.

ఉత్తమ్ కుమార్ రెడ్డికి, నాకు రాయలసీమ రొయ్యల పులుసుతో పనిలేదు.. తెలంగాణ ప్రజల హక్కులతోనే పని. ఇందుకోసం న్యాయమైన విధానంతో ఎక్కడైనా కొట్లాడేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. కృష్ణా బేసిన్ లో మేం కట్టుకునే ప్రాజక్టులకు ఏపీ అభ్యంతరాలు చెబుతోంది. నికర జలాల కేటాయింపు ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు అభ్యంతరాలు ఎందుకు? మీరు కూడా ముందుకొచ్చి సహకరించాలి కదా ఏపీ సీఎం గారు?



ఇది ఒకవైపు నుంచి వెళితే సమస్య పరిష్కారం కాదు%ొ% చర్చలతోనే పరిష్కారమవుతుంది. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం లిటిగేషన్లు పెడుతోంది. ఇన్ని మాటలు మాట్లాడుతున్న కిషన్ రెడ్డి ఎందుకు ఈ విషయంలో బాధ్యత తీసుకోరు? ఈ వివాదాన్నిపెంచి బీఆరెస్ పార్టీని బతికించుకుని రాజకీయ లబ్ధి పొందాలనుకుంటోంది.

వాళ్ల ఆరాటం నీటీ కేటాయింపుల కోసం కాదు.. ఇదొక రాజకీయ వ్యూహం. వ్యూహాత్మక ఎత్తుగడలతో అంతరించి పోతున్న బీఆరెస్ ను పునరుజ్జెవింపజేసేందుకు వీళ్ల ఆరాటం. తద్వారా బీఆరెస్ ను బతికించి రాజకీయ లబ్ది పొందాలన్నదే బీజేపీ వ్యూహం. దీనిపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలి. ప్రజలకు నిజాలు చెప్పకపోతే వాళ్లు చెప్పే అబద్ధాలే నిజమనుకుంటారు. హరీష్ రెండురోజులు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెడదాం. ఒక రోజు కృష్ణా బేసిన్ పై, ఇంకో రోజు గోదావరి బేసిన్ పై చర్చ పెడదాం. స్పీకర్ ఫార్మాట్ లో స్పీకర్ కు లేఖ రాయండి. ఈ రాచపుండును తెలంగాణ ప్రజలకు అంటగట్టింది ఎవరో తెలాల్సిన అవసరం ఉంది

మన శాశ్వతమైన నీటి హక్కులను సాధించుకునేందుకు స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాలి. కెసీఆర్ తో పంచాయతీ కాదు. మన హక్కులను ఎలా సాధించుకోవాలో తెలిపేందుకే ఈ సమావేశం.

మన ఫోకస్ అంతా కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీ పై పెట్టాలి. బీజేపీ పరోక్షంగా బీఅరెస్ ను బతికించేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇందుకు కిషన్ రెడ్డి పరోక్షంగా సహకరిస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడే ప్రతి మాట కేటీఆర్ ఆఫీస్ నుంచే వస్తుంది. కిషన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అనుమానాలు కలిగిస్తోంది

తెలంగాణ ప్రజల అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత కిషన్ రెడ్డిపై ఉంది. రాష్ట్రాల హక్కులను కాలరాయడానికి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇవ్వలేదు. బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ ముందున్న మొట్టమొదటి సమస్య గోదావరి నదీ జలాల సమస్య. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మొట్టమొదటి కార్యాచరణ తీసుకుని ప్రధాని దృష్టికి తీసుకెళ్లండి. ఇందుకు కావాల్సిన సమాచారం మా మంత్రులు అధికారులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 లక్ష్యం దిశగా సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యేందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్ధేశనర చేస్తున్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఓ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్), పరిశోదన-అభివృద్ధి-ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025, తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధానాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నొవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక నాన్సింగ్ అందించనున్నారు.

మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇ.ఎ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

అలాగే, తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది.

గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. దక్షిణ భారతదేశంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంలో భాగంగా తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల నేషనల్ హైవే విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## బల్కంపేట్ ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, జూలై 01(వార్త వేదిక సూర్య):**
ఆషాఢ మాసం పురస్కరించుకొని బల్కం పేట్ ఎల్లమ్మ తల్లిను మంగళవారం సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ పలువురు నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ... ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్ల పుడూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సరిత స్థానిక నేతలు పాల్గొన్నారు.



## పాల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టేషనరీ పంపిణీ

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 01(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ వాంబే కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నిత్యవసర విద్యా సామగ్రి




(స్టేషనరీ) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...
ఇలాంటి సేవా కార్యక్రమాలు పాఠశాల విద్యార్థుల అవసరాలను తీర్చడమే కాకుండా, చదువు పట్ల ఆసక్తిని పెంచుతాయి. విద్యా స్థాయిని మెరుగుపరచడంలో ఇలాంటి సహకార కార్యక్రమాలు ఎంతో కీలకంగా ఉంటాయి అన్నారు. పాల్ రెడ్డి ఫౌండేషన్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... విద్యార్థులను ప్రోత్సహిస్తూ, విద్యే ఒక మార్గదర్శక శక్తి, చిన్నారులు చదువులో ముందుకెళ్లేందుకు ఇది ఒక చిన్న సహాయ ప్రయత్నం మాత్రమే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతయ్య, మారుద్వతి, మంజుల, మదర్, అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అండాలు పాల్గొన్నారు.

## వైద్య వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలి : డాక్టర్ చేతన్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 01(వార్త వేదిక సూర్య):** అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నదని డాక్టర్ చేతన్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో మైలర్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఆరోగ్య సిబ్బంది కలిసి డాక్టర్ చేతన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. బహుమతిని అందచేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



అనంతరం డాక్టర్ చేతన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పది మందికి ప్రాణం పోసేది వైద్యుడే అన్నారు. అందుకే వైద్య శాఖలో పనిచేస్తున్న డాక్టర్లు అందరు నిబద్ధత, నిజాయితీతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ ఆర్గనైజర్ చంద్రకళ, స్టాఫ్ నర్స్ లు రోజా శిరమణి, రాఫీయా, మంజుల, శ్వేతా, జుబేధా బేగం, శిరీష, వసంత, ఆశవర్కర్స్ ఎస్ పద్మాలత, జి లక్ష్మి, భారతి, మీనా, రాధికా, శ్రీదేవి, అనురాధ, నవనీత, భాగ్య, రేణుక, నాగవేణి, మంజుల రూప తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్లో ఘనంగా ముగిసిన శ్రీ జగన్నథ స్వామి రథయాత్ర

**ఎల్ బి నగర్,జూలై 01 (వార్త వేదిక సూర్య):**
శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ జగన్నథ స్వామి రథయాత్ర మంగళవారం శ్రీ త్రిదండి భక్తి సౌరభ్ మహారాజ్ వారి సౌజన్యంతో నిర్వహించబడినది. ఈ సందర్భంగా ఉదయం శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు, భజనల అనంతరము ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి యన్. లావణ్య గారి ఆధ్వర్యములో, చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, కే. కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమాబు, ఎనుముల రవీందర్ రెడ్డి, యం. రాజేశ్వరి, ఆలయ అర్చక, ఎక్స్ అఫీషిఓ మెంబర్ అంబా ప్రసాద్ పాల్గొన్నారు. రథోత్సవములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారిపై భక్తితో కీర్తనలు పాడుతూ రథాన్ని లాగినారు. రథోత్సవము అనంతరము తీర్థ ప్రసాద వినియోగము జరిగాయి.



## జల్‌పల్లి శ్రీరామ్ కాలనీలో ప్రమాదకరంగా మ్యాన్ హోల్

### పట్టించుకోని అధికారులు

### నిర్లక్ష్యానికి కారకులు ఎవరు..?

**మహేశ్వరం, జూలై 01(వార్త వేదిక సూర్య):**
జల్‌పల్లి మున్సిపాలిటీ అధికారుల పనితీరుపై శ్రీరామ కాలనీ వాసులకు ఆగ్రహం తెప్పిస్తుంది: అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు , అసలే వర్షాకాలం డ్రైనేజీ మూత లేకపోవడం వల విషపురుగులు ఇళ్లలో చేరే అవకాశం ఉంది మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరామ కాలనీలో మున్సిపల్ కార్పొరేషన్ సూపర్వైజర్ పనితీరు బాగాలేదని చెబుతున్నారు బస్తీ వాసులు. మ్యాన్ హోల్ మూతలు పెట్టకుండా ప్రమాదానికి కారణం సూపర్వైజర్ అవుతున్నారు. వర్షాకాలము డ్రైనేజీ మూతలు తెరిచి ఉంటే చిన్నపిల్లలు పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. జల్పల్లి మున్సిపల్ సూపర్వైజర్ పనితీరుపై బగ్గు మంటున్న కాలనీ వాసులు ఈ నిర్లక్ష్యానికి కారణ మైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పలు మార్లు సమస్యలు చెప్పుకున్న గాలికి వదిలేస్తున్న సూపర్వైజర్. జల్పల్లి మున్సిపాలిటీ అధికారుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చాలా చెడ్డ పేరు వస్తుంది. డ్రైనేజీ పొంగిపొర్లుతున్న పట్టించుకోరు, చెత్త కుప్పలు పేరుకుపోతున్న పట్టించుకోరు శ్రీరామ కాలనీలో సమస్యలకు మార్గం చూపే నాయకులు కావాలని కోరుతున్న కాలనీవాసులు.



## ఆశా వర్కర్ల సమ్మె నోటీస్

### జూలై 9న దేశవ్యాప్త నిరసనలో పాల్గొంటామని వెల్లడి

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 01(వార్త వేదిక సూర్య):**
జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొంటారని తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రకటించింది. ఈ మేరకు కాటేదాన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ శ్రీకి సమ్మె నోటీసును అందజేశారు. యూనియన్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు సబిత, కార్యదర్శి లక్ష్మీ రాణి మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కింద నెలకు రూ. 26,000 స్థిర వేతనం ఇవ్వాలని వారు కోరారు. వారి ప్రధాన డిమాండ్లు ఇవి: ఆశా వర్కర్లను మూడో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఆన్‌లైన్ పనుల కోసం ల్యాప్‌టాప్‌లు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి, శిక్షణ ఇవ్వాలి. పీహెచ్‌సీ, ప్రభుత్వ ఆసుపత్రులలో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి. ఆశా వర్కర్లకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.
పెరిగిన ధరలకు అనుగుణంగా పాత 29 కార్మిక చట్టాలను కార్మికులకు ప్రయోజనకరంగా సవరించాలి. ఈ సమస్యల పరిష్కారం కోసమే ఆశా కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అస్మా బేగం, తపస్సు జుబేరియా బేగం, నాసియా, రైసా బేగం, వీణ, సరస్వతి, విజయ



లక్ష్మి, హైమావతి, వీరమని, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జూలై 01(వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ఎన్నికల సమయంలో ప్రజల చేతుల్లో తులం బంగారం చూపించిన కాంగ్రెస్ నాయకులు – ఇప్పుడు ఆ హామీ ఏమయ్యిందో చెప్పాలి.
ఆనాటి ముఖ్యమంత్రి మేనమామ లాంఛనంగా లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లక్ష రూపాయి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. నిబంధనల పేరుతో సామాన్య ప్రజల కలలు చెదగ కూడదు," అని ఎమ్మెల్యే విమర్శించారు.
"రూపాయి రూపాయి దాచుకుని ఆడపిల్ల పెళ్లి చేసే తల్లి దండ్రులు ప్రభుత్వానికి ఎదురుచూస్తుంటే, వారిని నిరాశపరచడం దుర్మార్గం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే, మాట నిల బెట్టుకోవడమే అసలైన పాలన," అని సబితా ఇంద్రారెడ్డి, పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి,గంగాపురం లక్ష్మినర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె



జయేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్, ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లచ్య నాయక్, నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్,గోపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్,చంద్రశేఖర్,భూపాల్ రెడ్డి,జంగయ్య,మస్కు బాబు, సదానంద్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు




ఇందిరా దేవేందర్,సురేష్, రాములు, మాజీ డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి,దేవీలాల్ నాయక్, పారిజాతం, యూత్ వింగ్ ,ఎస్సీ సెల్,సోషల్ మీడియా, మైనారిటీ, కార్మిక,స్పోర్ట్స్ విభాగం అధ్యక్షులు తాళ్ల కార్తీక్,సామయ్య,దీక్షిత్ రెడ్డి,మహ్మద్ అలీ,నవీన్ కుమార్,వెంకటేష్ పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి,శంకరి తిరుపతయ్య,తేజ నాయక్,అంజయ్య,వెంకటేష్ గౌడ్ , నర్సింహా, రామకృష, ఉదయ్, హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి, అశోక్, అరుణ్, గణేష్ గౌడ్,వినోద్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి

### - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల,జూలై 01(వార్త వేదిక సూర్య):**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇస్కాన్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో జగన్నాథ రథ యాత్ర మంగళవారం ప్రారంభం సందర్భంగా జగిత్యాల రోటరీ క్లబ్ వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు అడువల లక్ష్మణ్,చెట్పల్లి సుధాకర్,డిష్ జగన్,శివ కేసరి బాబు,దుమాల రాజ్ కుమార్, కుసరి అనిల్,పిట్ట



ధర్మరాజు, భోగ చిన్న జీఆర్,కత్రోజ్ గిరి,రంగు మహేష్,పోతునుక మహేష్, రవి శంకర్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం

**యాదాద్రి భువనగిరి,జూలై 01(వార్త వేదిక సూర్య):**
అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రవేటు హాస్పిటల్ ఘనంగా సన్మానించి పూల మొక్కలు అందజేశారు.
ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాటా ్లడుతూవైద్యులు నిత్యం వందలాది పేద రోగులకు వైద్యం అందిస్తూ ప్రాణాలను కాపాడుతున్నారని అన్నారు. సన్మానం పొందిన వారిలో డా: రాధాకృష్ణ మూర్తి, డా:ఓ వైసి, డా:అజయ్ కుమార్, డా:సంధ్య రాణి, డా:కరణ్ రెడ్డి, డా:పారిజాత ,డా:వర్షిత ,డా:కృష్ణ చైతన్య,డా: శివలు ఉన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ గారు, జిల్లా నాయకులు నీలం రమేష్, మాజీ కౌన్సిలర్ చిట్టిపోల్ సువర్ణ శ్రీధర్ గారు,మహమూద్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్,కోళ్లజు సతిష్, రత్నపురం శ్రీశైలం, ఆకుతోట రామకృష్ణ,ఎదుగాని సంతోష్,కొలిచేలిమి మల్లికార్జున్, మంగు నర్సింగ్ రావు, నాగు నరేష్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి అయ్యప్ప కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూలై 01 (వార్త వేదిక సూర్య):**
నాగోల్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ నందు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స్, ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులచే కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యల గురించి సుధీర్ రెడ్డికి వివరించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పై నుండి వచ్చే వరదనీటి



సమస్యల కోసం కాలనీ గుండా బాక్స్ డ్రైన్స్ వేయడం జరిగింది అని తెలిపారు. ఇట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణం వల్ల కాలనీ మునిగిపోయే ప్రమాదం నుంచి తప్పించబడింది. దీనికి అనుగుణంగా బండ్లగూడా చెరువు తూములను ఎర్పాటు చేయడం వల్ల మీద నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నాలాల ద్వారా మూసికి పంపడం జరుగుతుంది. కానీ ఇక్కడ డ్రైనేజీ సమస్యలు ఏర్పడడం జరిగింది. దానిలో అక్కడికి వచ్చిన అధికారులచే మాట్లాడుతూ కాలనీ సాసర్ వల్ల ఉండడం వల్ల ఎడమవైపు ఉన్న ఇండ్లకు, కుడివైపు ఉన్న ఇండ్లలోకి డ్రైన్స్ నీరు రావడం జరుగుతున్న నేపథ్యంలో నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల్లో సరిఅగు ఎత్తుపల్లాలు చూసుకొని నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టలని ఆదేశించారు. అలాగే డ్రైన్స్ పనులు పూర్తి అయ్యాక నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. అలాగే చెరువు నందు పేరుకుపోయిన సిల్ట్ తీయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ పనుల్లో భాగంగా ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రమేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, సతీశ్ మరియు కాలనీవాసులు నర్సింహాచారి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశం



**రామన్నపేట, జూలై 01(వార్త వేదిక సూర్య):** రామన్నపేట నియోజకవర్గం ఏర్పడాలని రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ సాధన సమితి రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెబ్బసు రాములు అధ్యక్షతన వహించగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గం 1952లో ఏర్పడినది నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గంలో వలిగొండ మోత్కూరు ఆత్మకూరు గుండాల మండలాలు ఉండేవి. ఈ ప్రాంతాన్ని పరిపాలించిన నాయకుల్లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేలుగా మంత్రులుగా అయినారు.

ఈ ప్రాంతానికి అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు .రామన్నపేట మండల కేంద్రంలో నాడు అన్ని రకాల సౌకర్యాలు ఉండేవి రామన్నపేట నియోజకవర్గం గొప్ప నాయకులు అభివృద్ధి పథంలో నడిపినారు రామన్నపేట నియోజకవర్గం 2009లో మన ప్రాంత నాయకులు ఢిల్లీ వరకు పోరాటం చేసిన మన పోరాటం ఒక పీడకల లాగా మనకు మెలిగింది .మన మండలంలో వివిధ పార్టీలకు సంబంధించిన గొప్ప పోరాట యోధులు గొప్ప లీడర్లు ఉన్నారు ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేసిన దురదృష్టం మనల్ని వెంటాడుతూ నియోజకవర్గం మన నుండి విడిపోయి నకిరేకల్ లో కలిసినది నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గం కాస్త మండలం గా మారినది ఆ తర్వాత 100 పడకలు కావలసిన హాస్పిటల్ రికార్డుల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా బోర్డులో మాత్రం ఏరియా హాస్పిటల్ గా కొనసాగుతున్నది రామన్నపేట మండలానికి రావలసిన రెవిన్యూ డివిజన్ డీఎస్పీ ఆఫీసు వివిధ రకాల ఆఫీసులు ఇతర ప్రాంతాలకు తరలిపోయినవి మన నాయకులు పోరాటం చేసిన అదృష్టం మనకు కలిసి రాలేదు.

కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు నియోజకవర్గ పునర్విభజన కార్యక్రమం దేశవ్యాప్తంగా కులకన సర్వే జరుగుతున్నది దీనికి అవకాశం 2026 డిసెంబర్ వరకు ఒక నివేదిక పంపాలని చిన్న అవకాశం ఉన్నది యాదాద్రి జిల్లాలో రామన్నపేట నియోజకవర్గం చేసే అవకాశం ఉన్నది కావున ఈ ప్రాంత బిడ్డలుగా ఈ ప్రాంత వాసులుగా నియోజకవర్గానికి కావలసిన అన్ని రకాల ఆఫీసులు కావాల్సినన్ని సౌకర్యాలు ఉన్నవి మన ప్రాంతవాసుల మందరం కలిసికట్టుగా పోరాటం చేసి రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కలిసి రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు సాగుదాం అని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్, బిజెపి రాష్ట్ర నాయకులు కన్నెకంటి వెంకటాచారి, బీజేవైఎం నాయకులు లక్ష్మణ్ , టిపిసిసి రాష్ట్ర నాయకులు వనం చంద్రశేఖర్, రామన్నపేట పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ గొలుసుల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్, టిడిపి నాయకులు పోష బోయిన. మల్లేశం ,రామన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు రాములు, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల. నరేందర్, మండల అధ్యక్షులు బందేల .అశోక్, డి.ఎస్.పి నాయకులు మల్లేశం, శేఖర్, కిరణ్ కుమార్ సిపిఐ జిల్లా కౌన్సిల్ ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, సిపిఎం నాయకులు ఎస్.కె మన్సూర్, రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య, ప్రజా పోరాటాల సమితి మండల అధ్యక్షుడు వరి కప్పల గోపాల్ ,ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షులు నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## తడి పొడి చెత్తపై అవగాహన

**మోత్కూరు, జూలై 01(వార్త వేదిక సూర్య):** తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని మున్సిపల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు 2వ, వార్డు ప్రజలకు తడి, పొడి, హానికరమైన చెత్తపై మెప్మా, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, ఆర్.పి.లు, పారిశుద్ధ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

### భువనగిరి పురపాలక పరిధిలో నివేషణ స్థలాలతో పాటు

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్



**భువనగిరి,జూలై 01(వార్త వేదిక సూర్య):** భువనగిరి మండల పట్టణ సంయుక్త కమిటీల సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ఎండి బాబా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ భువనగిరిలో నిరుపేదలు 2000 మంది ఇంటి అద్దెలు చెల్లిస్తూ నివాసాలు గడుపుతున్నారని వారికి 100 గజాల స్థలంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి మండల పరిధిలోగల గ్రామాలలో కూడా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ రాలేదని అన్నారు. గ్రామ కమిటీలు ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తున్నారని స్థలాలు లేకుండా ఇంటి అద్దె చెల్లిస్తున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఇప్పటికైనా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పత్రాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూములు భువనగిరి పట్టణంలో మండల పరిధిలో ఉన్నాయని వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

భువనగిరిలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పేదల కోసం ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని ఆందోళన చేసామని అన్నారు. ఈ వారంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని క్యాంపు కార్యాలయంలో సిపిఐ ప్రతినిధి వర్గం కలిసి మెమోరాండం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించామని అన్నారు. స్థానికసంస్థల ఎన్నికలు కూడా ప్రస్తావించి పార్టీ బలమున్న ప్రాంతాలలో అభ్యర్థులను నిలబెడతామని వారికి కాంగ్రెస్ పార్టీ సహకారం ఇవ్వాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు అలాగే బిల్డింగ్ సెల్లార్లలో పార్కింగ్ మాత్రమే ఉండే విధంగా పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ సమావేశంలో మహిలా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ,మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, కౌన్సిల్ సభ్యులు చింతల పెంటయ్య, చొప్పరి సత్తయ్య, బద్దం వెంకటరెడ్డి ,సోమన ఐలయ్య, కోట శంకర్ ,బండిరాల వెంకటేశం, నాగపురి యాదగిరి, గుండెబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

### భాజపా అధ్యక్షుని నియామకంలో

## కెసిఆర్‌కు ఏం సంబంధం..?



**మోత్కూరు,జూలై 01(వార్త వేదిక సూర్య):** తెలంగాణ భాజపా అధ్యక్షున్ని నియామకంపై బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ కు ఏం సంబంధమని మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అధికారంలో ఉండి ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య బాధ్యతలు మర్చి గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేయడంలో వైఫల్యం చెంది తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు భాజపా అధ్యక్షుడు నియామకంపై కేసీఆర్‌పై నిందలు వేయడం సరైంది కాదన్నారు.

## బెస్ట్ అవిలెబుల్ స్కూల్ స్కీం ఖాళీలను మాదిగలకు సీట్లు కేటాయించాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి

**మోత్కూరు,జూలై 01(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల షెడ్యూల్ కులాల విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన బెస్ట్ అవిలెబుల్ స్కూల్ స్కీం ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అదేవిధంగా రిజర్వేషన్ ఆధారంగా మాదిగలకు , మాదిగ ఉపకులలకు సీట్లు ఉన్నప్పటికీ వాటిని ఆ



కులాలు అవగాహన లేక వినియోగించుకోలేదని..ఆ సీట్లు సకాలంలో భర్తీ కానీయెడల డ్రా పద్ధతి ద్వారా సీట్లు రాని మాదిగ విద్యార్థులకు నేరుగా ఆ"యా సీట్లు కేటాయించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్‌కు సామాజిక సేవ నిర్వాహకులు గజ్జెల్లి మహేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్‌లు వినతి పత్రాన్ని అందజేశారు.

# శరద్ యాదవ్ సేవలు చిరస్మరణీయం

### బి.ఆర్.ఎస్.ఎస్.రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

**మోత్కూరు, జూలై 01(వార్త వేదిక సూర్య):** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్.) రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శరద్ యాదవ్ 78వ, జయంతి సందర్భంగా మంగళవారం నాడు స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు మేమెంతో మాకంతా వాటా కావాలని కేంద్ర పాలక ప్రభుత్వాలపై కొట్లాడిన వ్యక్తులలో శరద్ యాదవ్ ఒకరని చెప్పారు. శరద్ యాదవ్ తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవార్చుకొని శరద్ యాదవ్ 7సార్లు లోక్ సభ, 3సార్లు రాజ్యసభకు ఎన్నిక కావడంతోపాటు కేంద్ర విమానయాన.శాఖ,ఫార్మర్ శాఖ మంత్రిగా , ఎన్. డి. ఏ. కన్వీనర్ గా చేశారని గుర్తు చేశారు. బీసీల కోసం నిరంతరం చేసిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి,, స్థానిక నాయకులు లాదినేని సోమేశ్వర్, పానుగంటి సత్తయ్య, బోడ ప్రశాంత్, జినుకుల మత్స్య గిరి , ఎస్ ఉపేంద్రచారి,



ఎం.డి. సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పుస్తకావిష్కరణ

**భూదాన్ పోచంపల్లి, జూలై 01(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ( కొంగరి భాస్కర్ ఆడిటోరియం ) లో ఈ నెల 2 న భారత రాజ్యాంగం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్, రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేశ్వర్లు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .

### రిలే నిరాహార

# దీక్షలు విరమణ






**భూదాన్ పోచంపల్లి,జూలై 01(వార్త వేదిక సూర్య):** చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరాయి. ఈ దీక్ష శిబిరాన్ని జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేనేత రుణమాఫీ, జియో ట్యాగ్ కలిగిన అర్హులైన చేనేత కార్మికులకు చేనేత సహకార సంఘంలో నూతనంగా సభ్యత్వాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరించాలని, అర్హులైన వారందరికీ కొత్తగా జియో ట్యాగ్ నెంబర్లు ఇచ్చి ప్రభుత్వ పథకాలు లబ్ది చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర చేనేత శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, చేనేత రుణమాఫీ 15 రోజుల తర్వాత మాఫీ జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం చేనేత నాయకులు కొంక లక్ష్మీనారాయణ, మిరియాల కృష్ణమూర్తి, బిర్రు ఉప్పలయ్య లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. రుణమాఫీ 15 రోజుల తర్వాత జరగకపోతే మళ్లీ రిలే నిరాహార దీక్షలు చేపడతామని లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌ లి శాఖ డివో రాజేశ్వర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు , రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు చింతకింది రమేష్, జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, చేనేత నాయకులు భారత భూషణ్, బొమ్మ హరిశంకర్ , మంగళపల్లి శ్రీహరి, కూరపాటి బాబు, బిట్ల గణేష్,ఏలే శ్రీనివాస్, వల్లందాస్ ప్రవీణ్ ,పొ ట్ట బత్తిని వేణు, సీత కృష్ణ, జోగు శ్రీను, మిరియాల వెంకటేశం, కైలాసం, పెద్ది సత్తయ్య, ధనంజయ, కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మద్దతు ఉపసంహరించుకోవాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కొండపర్తి బాలచారి

**వలిగొండ,జూలై 1 (వార్తా వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్న మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థకు ప్రభుత్వ మద్దతు ఉపసంహరించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కొండపర్తి బాలచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థ ఏర్పాటుతో కులవృత్తులను నమ్ముకొని జీవిస్తున్న స్వర్ణకారుల బ్రతుకులు చిన్నా బిన్నం అవుతాయని, ఇలాంటి నిర్ణయాల వల్ల పనులు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఉందని, ఓ వైపు కార్పొరేట్ జువెల్లరీ షాపుల వల్ల స్వర్ణకారులు పనులు దొరకక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, రోజు రోజుకు పెరుగుతున్న బంగారం దరల వల్ల పనులు లేక స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.ప్రభుత్వం సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్న కార్పొరేట్ సంస్థకు మద్దతు ఉపసంహరించు కోవాలని అన్నారు.

ప్రభుత్వం స్వర్ణకారులను ఆదుకోవడానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 01/07/2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 15,00,096/-**

**శ్రీ స్వామి వారికి 600 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 30,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 64,660/- |
| కైంకర్యములు | - | 1400/- |
| సుప్రభాతం. | - | 5,600/- |
| బ్రేక్ దర్శనం. | - | 99,300/- |
| వ్రతాలు | - | 25,600/- |
| వాహన పూజలు | - | 4,800/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 8,100/- |
| పాతగుట్ట | - | 8,850/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,25,000/- |
| యాదఋషి నిలయం | - | 43,880/- |
| సువర్ణ పుష్పార్చన | - | 21,916/- |
| శివాలయం | - | 6,000/- |
| శాశ్వత పూజలు | - | 12,500/- |
| పుష్కరణి | - | 250/- |
| ప్రసాదవిక్రయం | - | 7,20,130/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 5,435/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 66,375/- |
| ఇతరములు | - | Nill |








## మోత్కూరు సి.ఐ.ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, జూలై 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలానికి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లను మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా కన్వీనర్ కూరెళ్ళ శ్రీరాములు, మండల అధ్యక్షులు, మెంట నగేష్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ చేసిన తహశీల్దార్

**మోత్కూరు,జూలై 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల కేంద్రంలో ఉన్నట్టువంటి శ్రీలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) మంగళవారం నాడు తహశీల్దార్ పి.జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని



సూచించారు. పెట్రోల్, డీజిల్‌లలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఆర్ఐ. జాలిగామ సుమన్ ఉన్నారు.

## పాల సంఘం అధ్యక్షునిగా కృష్ణమూర్తి

**వలిగొండ, జూలై 1 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో పాల సంఘం సభ్యులు నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కోండం కృష్ణమూర్తి ని, డైరెక్టర్లుగా నోముల మల్లేష్, జువ్వగాని చంద్రయ్య, సిరికొండ గోపాల్, సిరికొండ శంకరయ్య, సుక్క యాదయ్య, నోముల రాజమల్లు, దేశబోయిన రాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం పలువురు నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, జంగం శంకరయ్య, సిరికొండ జహంగీర్, కందుల మహేష్, గాడిపల్లి యాదయ్య, సుక్క యాదయ్య, కదిరెని స్వామీ, కందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి సదస్సులోని దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలి

**వలిగొండ, జూలై 1 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల గ్రామాలలో నిర్వహించిన భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన ఇటీవల నిర్వహించిన భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రతి దారఖాస్తును భూభారతి పోర్టల్ లో నమోదు చేయాలని, దరకాస్తులను పెండింగ్ లేకుండా ప్రతి దారఖాస్తును క్షున్నంగా పరిశీలించి, పాత రికార్డుల ఆధారంగా



మార్పులు చేర్పులు చేసి పరిష్కరించాలని సూచించారు. జటిల సమస్యలు ఉత్పన్నం అయితే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ప్రతి భూసమస్యను తప్పిదాలకు తావులేకుండా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ డే దినోత్సవం

**మోత్కూరు, జూలై 01 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ డే దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు ఆశ వర్కర్లు, ఏ.ఎన్.ఎం లు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది డాక్టర్లు హేమంత్ కుమార్ , అమరావతిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ కుమార్, అమరావతి లు మాట్లాడుతూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే మెరుగైన వైద్యం అందించేందుకు తాము శాయశక్తులుగా కృషి చేయాలని కోరారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలను చేయించే విధంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.



# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు

**రామన్నపేట,జూలై 01(వార్త వేదిక సూర్య):** కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు పిలుపునిచ్చారు. రామన్నపేట పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సమ్మె జయప్రదం చేయాలని బుక్ లెట్ ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నూతన నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చికార్మికుల హక్కుల్ని అరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్లకు కొమ్ముగాస్తు పని గంటల్ని పెంచుతూ శ్రమను దోపిడీకి పాల్పడుతుందని వాపోయారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భవన




నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రాసాల రమేష్, కొల్లూరు నాగరాజు, గోరిగ మల్లేష్, నూకల సైదులు, తరిగొప్పుల వెంకటరెడ్డి, బుడ్డా ప్రసాద్,అంకమ్మరాజు నాగరాజు, నాగరాజు తన్నీరు దుర్గారావు,తన్నీరు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కరెంట్ కష్టాలు

**భువనగిరి,జూలై 01(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేదలకు ఊరట కల్గిస్తుంది. పేదల స్వంత ఇంటి కలను నిజం చేయడానికి, స్వంత స్థలాలు కల్గి ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా అందించి సుమారు 60 గజాల స్థలంలో ఒక హాల్, వంటగది, మరియు బెడ్రూం అటాచ్డ్ బాత్ రూం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రంలో పేదరికంతో పూరి గుడిసెల్లో, రేకుల షెడ్డుల్లో, చాలా కాలంగా కిరాయి ఇండ్లల్లో ఉంటున్న వారిని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాన్ని అంది స్తుంది. అధికారులు గుర్తించిన చాలా మంది లబ్ధిదారులు ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు గృహ విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ మీటర్ల కోసం అధికారులను సంప్రదిస్తే విద్యుత్ శాఖ అధికారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని అంటున్నారు. అందుకు ఒక్క కమర్షియల్ మీటర్లు సాంక్షన్ కొరకు రూ 4050/(ఇంటి స్థలం కొనుగోలు డాక్యుమెంట్స్ ఉంటే) ఒకవేళ ఇంటి స్థలానికి సంబం ధించి నోటరీ డాక్యుమెంట్స్ ఉంటే రూ 7250/ డీడీ తీయాలని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ఇందిరమ్మ ఇళ్ల



లబ్ధిదారులకు గృహ అవసరాల కోసం ఇంటి స్థలానికి సంబంధించి కొనుగోలు డాక్యుమెంట్స్ ఉంటే రూ 2825/, ఇంటి స్థలానికి సంబంధించి నోటరీ డాక్యుమెంట్స్ ఉంటే రూ 3650/ రూపాయల డీడీ చెల్లించాల్సి ఉంది. కానీ విద్యుత్ శాఖ అధికారులు ధోరణి తో,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్తగా కరెంట్ కష్టాలు వస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, ఇళ్లు లేని నిరుపేదలు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్ళకు డొమెస్టిక్ మీటర్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

### గృహ అవసరాల మీటర్లు మాత్రమే ఇవ్వాలి : కొడారి వెంకటేష్ వినియోగదారుల సంఘం

ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు గృహ అవసరాల విద్యుత్ మీటర్లు మాత్రమే ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తుంటే , మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారుల ఆలోచన విరమించుకోవాలని, లేనిచో జిల్లా కలెక్టరేట్ ను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహ అవసరాల విద్యుత్ ( డొమెస్టిక్) కేటగిరీ 1 కింద 2 కిలో వాట్ల విద్యుత్ ను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాదారులకు సాంక్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆదర్శ పాఠశాల వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలి

**వలిగొండ, జూలై 1 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహములో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. మంగళ వారం ఆయన మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కు దశరథ కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా బాలికల వసతి గృహంలో ఎలాంటి వసతులు లేవని, విద్యుత్ దీపాలు సరిగా లేవని, బాత్ రూమ్ లకు దర్వాజాలు సరిగా లేవని ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెపుతూ హాస్టళ్లలో బాలికలు చేరాలంటే భయపడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు వసతి గృహం సందర్శించి సమస్యలు తెలుసుకొని బాలికలకు కనీస సౌకర్యాలు



కల్పించాలని అన్నారు.

## 108 సిబ్బందికి వేతనాలు లేక అవస్థలు

**మోత్కూరు, జూలై 01 (వార్త వేదిక సూర్య):** గత రెండు నెలల నుంచి 108లో పనిచేసే సిబ్బందికి వేతనాలు రావట్లేదు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నప్పటికీ అవి కూడా సకాలంలో రాకపోవడంతో 108 సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఈ నెలలో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కావడంతో తమ పిల్లలకు పుస్తకాలు, వారి ఇతర అవసరాలకు



డబ్బులు లేక అధిక వడ్డీతో అప్పులు చేసి తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 108లో పనిచేసే సిబ్బందికి సాధ్యమైనంత త్వరగా వేతనాలను చెల్లించాలని కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పూర్తి కోసం పేద ప్రజలకు సిమెంట్ స్టీల్ ఇసుక

### గ్రానైట్, తాపీ మేస్త్రీలు సహకరించాలి ఆర్డీవో కృష్ణారెడ్డి

**భువనగిరి,జూలై 01(వార్త వేదిక సూర్య):** భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ కృష్ణారెడ్డి మంగళవారం సిమెంట్ స్టీల్ షాప్‌లో యజమాన్యాలతో ఇటుకల గ్రానైట్ తాపీమేస్త్రి లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేద ప్రజల సొంతింటి కలలు నిజం చేయడం కోసం యాదాద్రి భువనగిరి డివిజన్ ప్రాంతంలోని భువనగిరి మండలంలో 743 మరియు పట్టణం 580 ఇండ్లను మంజూరు కావడం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్లను 100% పూర్తి చేయడం కోసం సిమెంట్, స్టీల్ షాప్ లో యజమానియాలు ఇటుక గ్రానైట్ తాపీ మేస్త్రీల లతో వివిధ లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న తరుణంలో మీ అందరి సహాయ సహకారాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉండాలని వాళ్లపైన అధిక ధరలు పెంచి లబ్ధిదారులను ఆర్థిక భారం మోపడం




చేయకూడదని గతంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కాక ముందుకు ఇసుక ఒక్క టన్నుకు 1300 రూపాయలు ఉంటే ఇప్పుడు 1800 రూపాయల వరకు పెంచడం, గతంలో ఒక్క ఇటుక ధర ఆరు రూపాయలు ఉంటే ఇప్పుడు పది రూపాయల వరకు పెంచడం, గ్రానైట్ రాయి ఒక ట్రాక్టర్ కు 4000 రూపాయలు ఉంటే ఇప్పుడు 6000 చేయడం పెంచడం, గతంలో సిమెంట్ ఒక్క బస్తా ధర 280 ఇప్పుడు 310 పెంచడం స్టీల్ కూడా గత ధరల కంటే ఎక్కువ ధరలు పెంచినందుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై పెను భారం కావడంతో లబ్ధిదారులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది గతంలోని సిమెంటు స్టీలు ఇటుక గ్రానైట్ మేస్త్రీలు కూలీలు ఏ విధమైన ధరలు తీసుకున్నారు ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న వాళ్లకు పాత ధరల ప్రకారమే తీసుకోవాలని ఆర్డిఓ షాపులు యజమాన్యాలను మరియు మెటీరియల్ సప్లై యజమాన్యాలు కోరడం జరిగింది షాప్‌లో యజమాన్యాలు మెట్టిదే సప్లై యజమానియాలు స్థానికులంగా స్పందించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మేము అన్ని విధాలుగా సహకరించి పాతధరల ప్రకారమే తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఏ ఓ మందాడు ఉపేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామలింగం ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ దినకర్ ఎస్సైలు లక్ష్మీనారాయణ అనిల్ రాజకీయ పార్టీ నాయకులు పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ మాజీ సర్పంచ్ నానం కృష్ణ గౌడ్ మరియు సిమెంట్ స్టీల్ షాప్ లో యజమాన్యాలు, ఇసుక గ్రానైట్ ఇటుక మెటీరియల్ సప్లై యజమాన్యాలు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్‌లో గృహహింసపై అవగాహన కార్యక్రమం

**మైలర్‌దేవ్‌పల్లి 01 జులై (వార్త వేదిక సూర్య) :** రాజేంద్రనగర్ సీడ్యీరీ (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) కేంద్రం మంగళవారం గృహ హింసపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు . రాజేంద్రనగర్ జి హెచ్ ఎం సి సర్కిల్ కార్యాలయ




కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది స్వయం సహాయక బృందాల సభ్యులు, కమ్యూనిటీ లీడర్‌లు ఆర్పీలు , పురుషులు మరియు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎస్.ఐ.లు భాను ప్రకాష్ , రాజ్ కుమార్ గారు, షీ టీమ్ రాజేంద్రనగర్ డివిజన్ ఇన్‌చార్జ్ ప్రకాష్ రావు , జి హెచ్ ఎం సి రాజేంద్రనగర్ సర్కిల్ డి.పి.ఓ. స్వాతి నల్గొండ జిల్లాకు చెందిన జాగృతి పోలీస్ కళా బృందం హాజరయ్యారు. సి దేవ్ కేంద్రం అందించే వివిధ సేవలు, కౌన్సిలింగ్ ప్రక్రియ గురించి కార్యక్రమానికి హాజరైన వారికి వివరంగా వివరించారు.సి దేవ్ సేవలను సులభంగా ఎలా పొందవచ్చో తెలియజేశారు. గృహ హింసకు గురవుతున్న ఇతర మహిళలకు సి దేవ్ కేంద్రాన్ని సహాయం కోసం సంప్రదించడానికి ఎలా మార్గనిర్దేశం చేయాలో కూడా వారికి సూచించారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5:00 గంటలకు ముగిసింది. సమావేశం అనంతరం పలువురు హాజరైనవారు సి దేవ్ బృందాన్ని సంప్రదించి, తమ కమ్యూనిటీలలో పంపిణీ చేయడానికి కరపత్రాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమం పట్ల వారు చాలా సానుకూల స్పందన వ్యక్తం చేశారు.

## బండ కొట్టే సమయంలో ప్రమాదం.. వ్యక్తి మృతి

**మోత్కూరు, జూలై 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో మంగళవారం నాడు విషాదకర ఘటన చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు పట్టణ కేంద్రంలోని కాశవారిగూడెం కాలనీకి చెందిన షేక్ .నాగుల్ మీరా అలియాస్ సలీం (28) అనే యువకుడు ప్రతిరోజు మాదిరిగానే తనతోటి స్నేహితులతో కలిసి బుజిలాపురం గ్రామంలో ఉన్నట్టువంటి తమ వృత్తి లో భాగంగా బండ కొట్టే పనిలోకి వెళ్లారు. ఆ సమయంలో ఓ పెద్దబండ ( గుండు) కదిలించేందుకు ప్రయత్నించగా ఆ బండ అదుపుతప్పి నాగుల్ మీరా అలియాస్ ( సలీం) పై పడింది.



ప్రమాద స్థలంలో తన తోటీ కార్మికులు వెంటనే చూసి నాగుల్ మీరా ను కాపాడే ప్రయత్నం చేసి 108 అంబులెన్స్ లో మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మొదటగా తరలించి, అక్కడ నుంచి భువనగిరి ఏరియా ఆసుపత్రి గా తరలిస్తుండగా నాగుల్ మీరా (సలీం) మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య తో పాటు 10 ఏళ్ల లోపు ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. ఈ సంఘటన తో నాగుల్ మీరా (సలీం) కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## జూలై 9 సార్వత్రిక సమ్మె

**నల్లగొండ,జూలై 01(వార్త వేదిక సూర్య):** పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ, జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ముందుకు తెచ్చిందని అన్నారు. దేశమంతటా పూర్తిస్థాయిలో లేబర్ కోడ్లు అమల్లోకి రాకముందే జమ్మూ కాశ్మీర్లో యు 420 యూనియన్ల రిజిస్ట్రేషన్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను






అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలు పని దినంగా మార్చిందని, రాత్రి షిఫ్ట్ ల్లో మహిళలు పనిచేయాలని నిర్ణయించిందని అన్నారు. కార్మిక శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం 50 సంవత్సరాల నుండి అమాలీలకు నెలకు 9000 రూపాయల పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తూ, అమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న జూలై 9 సార్వత్రిక సమ్మెలో హమాలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నల్గొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరయ్య, అంజయ్య, వీరబాబు, బక్కయ్య, నాగరాజు, వెంకన్న ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే

# గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

**- డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**నల్లగొండ, జూలై 1 (వార్తా వేదిక సూర్య):** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 19వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి శృతి, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, జెల్ల వివేక్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్బో పాఠశాలలో డాక్టర్స్ డే దినోత్సవం




**దేవరకొండ,జూలై 01(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్స్ డే దినోత్సవం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు డాక్టర్స్ వేషధారణ ధరించి ప్రస్తుతం మనము ఆరోగ్య విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరించడం జరిగింది. ముఖ్యంగా గుండెపోటు సమస్యను ఎలా అధిగమించాలో డ్రామా రూపంలో వివరించడం జరిగింది.

# విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగులు పంపిణి

## విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలి : అబ్బూరి జయ మాధురి

**దేవరకొండ, జూలై 01(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని శ్రీ వాత్సల్య వల్లి ఫౌండేషన్ ప్రెసిడెంట్ జయ మాధురి అబ్బూరి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ పాఠశాల, కొత్తబావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,వేద పాఠశాలలో వంద మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, నోటుబుక్స్, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ వాత్సల్య వల్లి ఫౌండేషన్ చైర్మన్ జయ మాధురి మాట్లాడుతూ హైదరాబాద్ లోని



సరూర్నగర్ లో ఓల్డ్ ఏజ్ హెూం నిర్వహిస్తున్నామని దీంతో పాటు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు మా సంస్థ ద్వారా సేవ చేయాలనే తపనతో విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. త్వరలో కొండమల్లేపల్లిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి. హృతిక్,ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ.రాము,పల్లా తిరుపతిరెడ్డి, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,హెచ్ఎం వెంకట్రెడ్డి, వేరుకొండ చంద్రయ్య, సైదా నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు .

# గుండ్రాంపల్లిలో ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవం

**చిట్యాల రూలర్,జూలై 1(వార్త వేదిక సూర్య):** వైద్యో నారాయణ హరి వైద్యుడు దేవునితో సమానంగా భావించే వైద్యుల దినోత్సవం సందర్భంగా గుండ్రాంపల్లి కేంద్రంగా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న అటువంటి గ్రామ ప్రాథమిక వైద్యులు (గంగాపురం సత్యనారాయణ, రుద్రముఖచారి, చిట్టిప్రోలు రాజశేఖర్) గుండ్రాంపల్లి పెద్దలు,వివిధ పార్టీల నాయకులు వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల నాయకులు బోడిగె లక్ష్మయ్య గౌడ్. అంజయ్య గౌడ్. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నరసింహ గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని అంజయ్య గౌడ్. బిఆర్ఎస్ నాయకులు భీమిడి చిన్న వెంకటరెడ్డి. కాంగ్రెస్ నాయకులు చెరుకు స్వామి గౌడ్. గోపగోని లింగస్వామి లు పాల్గొన్నారు.



# 5న జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల సర్వేలు జయప్రదం చేయండి

## పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు

**నల్లగొండ,జూలై 01(వార్త వేదిక సూర్య):** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, మందుల కొరత డాక్టర్ల కొరత తీర్చాలని, పి హెచ్ సి స్థాయిలో ఉన్న సమస్యలను వెలికి తీయడానికి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఒకరోజు సమగ్ర సర్వేలు నిర్వహించనున్నట్లు, ఈ సర్వేలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రం రాజుపేట తండాలో ఐద్వా ఆధ్వర్యంలో ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో సరియైన వసతులు కల్పించాలని, ప్రజలకు అవసరమైన మందులు



అందుబాటులో ఉంచాలని, డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ అధికమైందని, ప్రభుత్వ వైద్య నిర్లక్ష్యానికి గురికావడం వలన ప్రజలలో అపనమ్మకం ఏర్పడి, ప్రైవేటు వైపు పరుగులు తీస్తున్నారని తెలిపారు. ఈ అపవాదు తొలగించడానికి ఐద్వా తరపున కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు చిత్తశుద్ధితో మెరుగైన వైద్యం అందించినట్లయితే అత్యధికంగా ప్రజలు ఉచిత వైద్యానికే వస్తారని తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నూతన టెక్నాలజీతో పరికరాలు, ఎక్రేలు, ల్యాబ్లు,రక్త పరీక్షలు విరివిగా చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర సర్వేలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలఐద్వా కార్యదర్శి దామెర లక్ష్మీ, నాయకురాలు కొడదల కల్పన, కేశ బోయిన యాదమ్మ, భుజాలు సోనా, లలిత, వెంకమ్మ, లక్ష్మీ, మల్లమ్మ, రాములమ్మ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం అంటే దండుగ కాదు వ్యవసాయం అంటే పండుగ

## రైతును రాజు చేయడమే లక్ష్యంగా పని చేస్తాం : ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 01(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా జొన్న మరియు కందివిత్తనాల చిరు సంచులను లబ్ధిదారులకు స్వయంగా అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేంతవరకు ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతూనే ఉంటుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.

వ్యవసాయం అంటే దండుగ కాదు వ్యవసాయం అంటే పండుగ. రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా పని చేస్తామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వానికి రైతులు మొదటి ప్రాధాన్యత. అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే రైతు భరోసా కింద 7,625 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం. వచ్చే పదేండ్లలో వ్యవసాయాన్ని పండుగ చేస్తాం. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 25,35,964 మంది రైతులకు సంబంధించి 20,617 కోట్ల రూపాయలు చెల్లించి రుణ విముక్తులను చేశాం అని అన్నారు.

రైతాంగానికి అండగా నిలబడాలన్న లక్ష్యంతోనే రుణ మాఫీ,



రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, స్ప్రింక్లర్స్, డ్రిప్, సోలార్ గిరి వికాసంలో పంపుసెట్లు, సివిల్ సప్లయ్ విభాగం ద్వారా ధాన్యం కొనుగోలు ఇలా కేవలం 18 నెలల కాలంలో వ్యవసాయ రంగంపై 1 లక్ష 04 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం అని అన్నారు.

అనంతరం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. L1,L2,L3లతో సంబంధం లేకుండా కేవలం నిజమైన అర్హులకు గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులు సూచించారు.

తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేద వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది. మిగతా రెండు, మూడు, నాలుగు విడతలలో కూడా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం అని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి,పీడీ రాజ్ కుమార్, అగ్రికల్చర్ ఏ డి శ్రీ లక్ష్మీ,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓలు, ఏలు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ఎస్యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు రావలసిన బిఏఎస్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలి

**నల్లగొండ,జూలై 01(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పించిన విద్యార్థులకు సంబంధించిన, ఫీజు, బుక్స్ తదితర సౌకర్యాల బిల్లులు ప్రభుత్వం వెంటనే ప్రైవేటు విద్యాసంస్థలకు ఇవ్వాలని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.

మంగళవారం సుందరయ్య భవన్ లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి, లాటరీ ద్వారా ఎంపిక చేసి, ప్రైవేటు విద్యాసంస్థలకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా పంపుతున్న విద్యార్థులకు ప్రభుత్వము నుండి 4 సంవత్సరాలుగా రావలసిన బిల్లులు ప్రైవేటు విద్యాసంస్థలకు ఇవ్వకపోవడంతో, ఆ విద్యార్థులను స్కూలుకి రానివ్వకుండా, బుక్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం




పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని, ప్రైవేటు విద్యాసంస్థలతో మాట్లాడి, విద్యార్థుల విద్య కొనసాగే విధంగా, బుక్స్ వెంటనే ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు పేద విద్యార్థులకు 25% విద్యానందించాలనే నిబంధన పాటిస్తున్నాయా లేవా?? అని విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజు నియంత్రణ లేకుండా తమ ఇష్టానుసారం డొనేషన్ల పేరుతో, ట్యూషన్ ఫీజు పేరుతో బుక్స్, యూనిఫామ్ అమ్ముతూ పేదల నుండి జలగల్లా పట్టి పీలుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజు చార్ట్ ను స్కూలు బయట ప్రదర్శించాలని, స్కూల్ ప్రాంగణంలో ఇతర వ్యాపార వ్యవహారాలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ,గాదె నరసింహ, ఆవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ , జూలై 1 (వార్తా వేదిక సూర్య):** జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి ,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు,ఎం ఎల్ సి లు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరుకానున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించనున్న ఉదయాదిత్య భవన్ ను సందర్శించి డయాస్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా సమీక్ష సమావేశానికి ఆయా జిల్లాల వారీగా సమీక్షించే అంశాలపై నోట్స్ తయారీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ , తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు 6 కోట్ల రూపాయల వ్యయంతో టిటిడిసి వద్ద నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి నూతన ఎస్ ఈ కార్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. బుధవారం (2.7.2025) నాటి మంత్రుల కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఉదయం 8 గంటలకు నల్గొండ చేరుకుంటారని, ఉదయం 10:45 నిమిషాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయఆవరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ చేరుకొని అక్కడ నల్గొండ, సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. సమీక్ష అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు టీటీడీసీ వద్ద నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి ఎస్ ఈ



కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, అనంతరం సాయంత్రం 4 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారని ఆమె తెలిపారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ బి.వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఫణిజా, గణేష్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుణ్య,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఇంద్రోజ్ విక్రమ్‌చారి మృతి బాధాకరం

## -విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విక్రమ్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి

## -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూలై 01(వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన ఇంద్రోజ్ విక్రమ్ చారి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విక్రమ్ చారి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విక్రమ్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి ఆయన కోరారు. విక్రమ్ చారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు సోనగంటి గోవర్ధనాచారి, రామలింగం,మర్రు రామారావు,రమావత్ కొండల్ నాయక్, బొడ్డుపల్లి కృష్ణ,సిమర్ల కృష్ణ యాదవ్,వీరమల్ల వెంకటయ్య,సోనగంటి కొండల్ చారి, రమావత్ మాంత్య నాయక్,తదితరులు ఉన్నారు.






## స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత కల్పించాలి

**చౌటుప్పల్, జూలై 01(వార్త వేదిక సూర్య):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు మండలాధ్యక్షులు జువ్వి నర్సింహ, ప్రధాన కార్యదర్శి సంగెమ్ నర్సింగరావులు డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం చింతల గూడెం దామెర తంగడపల్లి లో మాల మహానాడు గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో మాలలకు ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణతో మాల లకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. మాలలు తమ హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ లను ఎన్నుకున్నారు. చింతలగూడెం అధ్యక్షుడిగా ఆవుల గణేష్, ఉపాధ్యక్షుడుగా కట్ట రాజు ప్రధాన కార్యదర్శి జువి యాదయ్య, దామెర అధ్యక్షుడిగా సాతిరి భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా సాతిరి సురేష్, తంగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇటీకకమల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా లక్కు నర్సింహా కమిటీ కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల లింగస్వామి, కట్ట శంకరయ్య, జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, జువ్వి శివ, గోలి స్వామి, నామ బాలరాజు, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్ వల్లబోతు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు మెటీరియల్‌ను తక్కువ ధరకు సప్లై చేయాలి

**- ఎంపీడీవో సందీప్ కుమార్**

**చౌటుప్పల్, జూలై 01(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన అన్ని రకాల మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేయాలని చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే





మెటీరియల్ సరఫరా యజమానులతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే సిమెంటు, సీకు, కంకర, ఇటుక, గనేట్ రాయి, సుతార్ మేస్త్రి, క్రషర్ తదితర మెటీరియల్ యజమానులతో సమావేశం నిర్వహించి వ్యాపారుల సానుకూలతతో మెటీరియల్ కు సంబంధించి రేట్లను నిర్ధారించారు. అందరి అంగీకారంతో నిర్ణయించిన రేట్లు కాకుండా ఎవరైనా అదనంగా వసూలు చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో హెచ్చరించారు. మండల తహసిల్దార్ వీరాబాయి, హౌసింగ్ ఏఈ ఎండి రాజియోద్దీన్, ఎంపీవో ఊట్కూరు అంజిరెడ్డి, స్థానిక ఎస్సై డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలి

**తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్**

**చౌటుప్పల్, జూలై 01(వార్త వేదిక సూర్య):**
మంగళవారం రోజు చౌటుప్పల్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు .హాస్పిటల్ లోని మెడికల్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ కేర్, జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, ఎక్స్ రే తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్, తదితరులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని



సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్ స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్‌ను పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్పిటల్ నిర్వహణ తీరు మంచిగా ఉందని కొనియాడారు.

నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లడారు. కాంట్రాక్టర్ కమిషనర్‌కు నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని త్వరగా పనులు పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందని కాంట్రాక్టర్ వివరించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, హాస్పిటల్ సూపర్డెంట్ చిన్నా నాయక్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ .యశోద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ పరిశ్రమ వద్దు.. స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ముద్దు

### స్వర్ణకార వృత్తిదారులకు న్యాయం చేస్తే ఉద్యమిస్తాం

### యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు కొండపర్తి బాలా చారి హెచ్చరిక



**యాదాద్రి భువనగిరి, జూలై 01(వార్త వేదిక సూర్య):**
700 కోట్ల రూపాయల వ్యయంతో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థను ఏర్పాటు చేస్తే స్వర్ణకార వృత్తిదారుల పొట్టలు కొట్టడమేనని యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలా చారి పేర్కొంటూ పరిశ్రమ ఏర్పాటును తీవ్రంగా ఖండించారు. గోల్డ్ పరిశ్రమ ఏర్పాటును తక్షణమే ప్రభుత్వం రద్దుచేసి స్వర్ణకార వృత్తిదారుల వెల్ఫేర్ బోర్డు ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ కులవృత్తులను ధ్వంసం చేసిస్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం శోచనీయం అన్నారు. కార్పొరేట్ సంస్థల వల్ల వృత్తిపై ఆధారపడి బతుకుతున్న స్వర్ణకార కార్మికుల కు తీవ్ర అన్యాయం జరిగి వృత్తి పనులు దొరకక రోడ్డు మీద పడతారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరో వైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థను ప్రోత్సహించకుండా వృత్తిపై ఆధారిపడై బ్రతుకుతున్న స్వర్ణకార కార్మికుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బాలా చారి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది స్వర్ణకారుల విజ్ఞప్తిని ప్రభుత్వం పెడచెవిన పెట్టి తమ వృత్తిదారులకు అన్యాయం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని జిల్లా అధ్యక్షులు హెచ్చరించారు.





# త్రినిటీ విద్యాసంస్థలలో ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు

**చౌటుప్పల్, జూలై 01(వార్త వేదిక సూర్య):**
ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థలలో ఒకటవ తరగతి చదువుతున్న 200 మందివిద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో వైద్య వృత్తి యొక్క విశిష్టతను, అవసరాన్ని కళ్ళకు కట్టినట్లు రాత్రనకా పగలనకా రోగుల క్షేమాన్ని కోరుకుంటూ, అమ్మ జన్మనిస్తే వైద్య దేవుడు ప్రాణాలను నిలబెడుతున్నారని సిపిఆర్ ,ప్రథమ చికిత్స, ఆపరేషన్, గాయాలకు కట్టుకట్టడం ,స్ట్రక్చర్ పై తీసుకెళ్లడం ,వీల్ చైర్ నడపడం లాంటివన్నీ ప్రదర్శించారు .ఈ



కార్యక్రమంలో డాక్టర్ రాజు డెంటిస్ట్ పాల్గొని ఈ కార్యక్రమము 20 సంవత్సరముల క్రిందటి నా విద్యార్థి దశను గుర్తుతెచ్చిందని ఆ రోజులను వివరించారు .కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గారు మాట్లాడుతూ విశిష్ట మైన ఏ రోజున వదిలిపెట్టక విద్యార్థినీ విద్యార్థులలో వివిధ వృత్తుల యొక్క విశిష్టతలను తెలుపుతూ విద్యార్థి నీ విద్యార్థులకు నూతన విద్యా విధానాలను ఈ విద్యార్థులు వారి భవిష్యత్తును పెంచుకునే విధంగా కార్యక్రమాలు నిర్వర్తించి విద్యార్థినీ విద్యార్థులను ఉత్తేజపరచడం విద్యాసంస్థలకు సాధ్యమని అన్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రినిటీ పాఠశాల యందు చదివి ప్రస్తుతం అపోలో మెడికల్ కాలేజ్ నందు వైద్య విద్యార్థినిగా చదువుతున్న ముత్తిరెడ్డిహరిని రావడం విద్యాసంస్థకు గర్వకారణ మని తెలిపారు. ముత్తిరెడ్డి హరిణి మాట్లాడుతూ నాలాగా త్రినిటీ విద్యార్థులందరూ ఏదో ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని కోరుకుంటున్నాను అని ,మనసుపెట్టి చదివితే ఏది











అసాధ్యం కాదని విద్యాసంస్థ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల మార్గదర్శకంలో మనమందరం ఉండడం అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమాన్ని త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యానగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చిరందాసు ధనుంజయకు ఘనంగా సన్మానం

**చౌటుప్పల్, జూలై 01(వార్త వేదిక సూర్య):**
విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రపై డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించి ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డును పొందిన పట్టణ కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మరియు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు చిరందాసు ధనుంజయను పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో .మంగళవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కాలనీవాసులు, పట్టణ ప్రము ఖులు చిరందాసు ధనుంజయ -భ్రమరాంబ దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. మెమెంటోను అందజేశారు. సత్కార పత్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర పై 29 నిమిషాల డాక్యుమెంటరీ నిర్మించడం గొప్ప విషయం అన్నారు. తాను నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రానికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 12 అవార్డులతో పాటు ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ పాల్కి అవార్డు సైతం పొందడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో చిరందాసు ధనుంజయ అవార్డు-1996 పేరిట చేనేత కళాకారుల జీవనశైలి పై మరో చిత్రాన్ని రూపొందిస్తుండడం అభినందనీయమని కొనియాడారు.





రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్యలు, ఈ ప్రాంతంలోని వృత్తిదారులు, ప్రజల జీవనశైలి పై కూడా చిత్రాల నిర్మించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మండల సుభాష్ చంద్ర చారి, మాజీ అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్లు తాడూరి శిరీష పరమేష్, పోలోజు శ్రీధర్ బాబు, కాలనీ కోశాధికారి వనం రాజు, ప్రతినిధులు ముటుకుల్లోజు ప్రభాకర్ చారి, ముత్యాల సత్తిరెడ్డి అందోజు నాగభూషణం చారి, దాడి సురేందర్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాసోజు సంపూర్ణ చారి, గోశిక స్వామి, సుంచు రాజు, గుర్రం నరసింహ, పోలోజు శ్రీనివాస చారి, కాట్రగడ్డ శ్రీనివాస్, చిలకల శ్రీనివాస్ యాదవ్, వర్గాల బాలసుబ్రమణ్యం, జల్ల రమేష్, దోర్నాల పాండు, చెరుకు మల్లేష్, మద్దూరి మురళీధర్ రావు, గుంటోజు జంగయ్య చారి, ఉయ్యాల జంగయ్య, జిల్లా బిక్షం, జిల్లా చంద్రం, బాలగోని లక్ష్మణ్, అయ్యాడపు అజిత, మండరోజు అమృత, ముటుకుల్లోజు నీరజ, వనం మమత, బైరు మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే..

**చౌటుప్పల్, జూలై 01(వార్త వేదిక సూర్య):**
01-07-2025 మంగళవారం రోజున అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ భవన్ నందు డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ గారి అధ్యక్షతన లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ లయన్స్ మెంబర్లు డాక్టర్లు డాక్టర్ అవ్వారి శ్రీనివాస్ ప్రసాద్ , డాక్టర్ శ్వేతా ప్రియాంక, డాక్టర్ ఫణిందర్, డాక్టర్ దేప అనిల్, గార్లను లయన్స్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ పోలోజు



శ్రీనివాస్ చారి మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి డాక్టర్లు దేవుళ్ళతో సమానమని. డాక్టర్లు కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజల ప్రాణాలను కాపాడిన కనిపించే దేవుళ్ళని అన్నారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తీరం దాస్ జగన్నాథ్, కార్యదర్శి ఎండి హతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ కుటుంబ సభ్యులు పాల్గొని లయన్స్ డాక్టర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## తుమ్మ చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

### తాసిల్దార్‌కు గొర్ల కాపరుల వినతి

**మోటకొండూరు, జూలై 01 (వార్త వేదిక సూర్య):** చాడ పెద్ద చెరువులో బ్రతికున్న తుమ్మ చెట్లను నరికి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మల్లికార్జున గొర్ల కాపరుల సహకార సంఘం సభ్యులు మోటకొండూరు తాసిల్దార్ నీ కోరారు. ఈ మేరకు మంగళవారం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలోని పెద్ద చెరువులో ఎండిపోయిన తుమ్మ చెట్లకు గ్రామ కార్యదర్శి బహిరంగ వేలం వేశారని ఆ వేళలో ఒక వ్యక్తి చెట్లని నరికి వేయుటకు గ్రామపంచాయతీ నుండి అనుమతులు తీసుకున్నారని అన్నారు. అయితే అనుమతులు తీసుకున్న వ్యక్తి ఎండిపోయిన చెట్లు కాకుండా బ్రతికి ఉన్న చెట్లను కూడా నరుకుతున్నాడని అదేంటని గొర్ల కాపరులు ప్రశ్నిస్తే మీకు ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి అని అంటున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికి ఉన్న చెట్లని నరికి వేయడం వలన గొర్లకు మేత దొరకక ఇబ్బంది పడుతున్నాయని అన్నారు.అధికారులు చొరవ తీసుకొని వేలంపాటలో ఎండిపోయిన చెట్లకు మాత్రమేనా బ్రతుకున్న చెట్లకు కూడా పంచాయతీ కార్యదర్శి వేలంపాట వేశాడా అనే విషయాన్ని విచారణ చేపట్టి చెట్లు నరికి వేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ నీ కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గొర్ల కాపరుల సహకార సంఘం అధ్యక్షులు రాజబోయిన యాదగిరి యాదవ్, ఉపాధ్యక్షులు నలేంద్ర శ్రీశైలం యాదవ్, డైరెక్టర్ రాజబోయిన శ్రీశైలం యాదవ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం మదర్ డైరీ చైర్మన్‌గా కొప్పుల వెంకటరెడ్డి

**మోటకొండూరు/ వార్తా వేదిక సూర్య:**



కొండాపురం పాల సంఘం ఎన్నికల్లో మదర్ డైరీ చైర్మన్ గా కొండాపురం గ్రామానికి చెందిన కొప్పుల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో నిర్వహించిన ఎన్నికలలో పలు పార్టీల నాయకులు గ్రామస్తులు అంతా కలిసి ఆయన్ని చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించీన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మదర్ డెయిరీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, రైతుల సమస్యల పట్ల పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉపేందర్ రెడ్డి, మల్లారెడ్డి ,రాజిరెడ్డి, రఘుపాల్ రెడ్డి, స్వామి, కృష్ణ, భాష పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం

**యాదాద్రి/ వార్తా వేదిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం లో డాక్టర్స్ డే సందర్భంగా కేకే నర్సింగ్ హోమ్ డాక్టర్లను యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ముందుగా డాక్టర్ తాడూరి కృష్ణ



చైతన్య ని తదనంతరం డాక్టర్ కిరణ్మయి ను యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, తాడూరి ఆంజనేయులు కుమ్మర సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు గణేష్, తాడూరి రాజ్ కుమార్ సెక్రెటరీ, చినగారి కృష్ణ, చిన్నగారి బలరాం పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన దేవరకొండ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు

**దేవరకొండ, జూలై 01(వార్త వేదిక సూర్య):**
మంగళవారం రోజు న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ రమేష్



నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరిగింది. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గ్యార యాదగిరి, ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్, యాదయ్య, బంగారి తదితరులు పాల్గొన్నారు

## దగ్గు లక్ష్మీదేవి మృతి బాధాకరం

### మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూలై 01(వార్త వేదిక సూర్య):** డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన దగ్గు లక్ష్మీదేవి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం కామేపల్లి గ్రామంలో లక్ష్మీదేవి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు



శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట పి ఎస్ సి ఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,బిఆర్ఎస్ నాయకులు మాధవరం జనార్ధన్ రావు,గొడుగు వెంకటయ్య, కొండల్ రావు,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ్, వడత్య బాలు,తదితరులు పాల్గొన్నారు







## ఉత్తమ సేవలందించిన డాక్టర్లను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,జూలై 01(వార్త వేదిక సూర్య):**
సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహా భాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు. డాక్టర్ వృత్తిని ఇతర వృత్తులతో పోల్చుకోలేమని తెలిపారు.
జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన డాక్టర్లను శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. డాక్టర్లు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తారని, మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తి లో డాక్టర్లు ఉండడం వారి అదృష్టమని తెలిపారు.
జిల్లాలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు మంచి సేవలు







అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సేవలను ఇలాగే కొనసాగించడమే కాకుండా, మానవత్వాన్ని స్పృశించే విధంగా సేవలందించాలని కోరారు. భవిష్యత్తులో జిల్లా ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇతర డాక్టర్లు ఉన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### మండల కేంద్రంలోని బాలికల హాస్టల్‌ని ఆకస్మిక తనిఖీ

**మోటకొండూరు, జూలై 01 (వార్త వేదిక సూర్య):**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో బిసి గురుకుల బాలికల హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేశారు.హాస్టల్‌లో కిచెన్‌ను పరిశీలించారు.
నూతన మెనూ ప్రకారం వండిన ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన




భోజనం విద్యా ర్థినీ విద్యార్థులకు పెట్టాలన్నారు. హాస్టల్ గదులు వర్షం వచ్చినపుడు కురుస్తున్నాయి అని చెప్పడంతో వెంటనే మరమత్తులు చేయిస్తా అని అన్నారు.
హాస్టల్ వచ్చేవారికి రోడ్డు సరిగా లేకపోవడంతో రోడ్డు వేయించాలని విద్యార్థులు కోరడంతో వెంటనే స్థానిక ఎంపీడీఓ తో మాట్లాడి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. 10 వ తరగతి విద్యార్థులు అందరు కూడా ఇప్పటి నుండే బాగా చదువుకోవాలని వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి సైకిల్ లను బహుమతిగా అందజేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాచకాలువ సమస్యను పరిష్కరించాలి

### డివైఎఫ్ఐ & ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.

**నల్లగొండ,జూలై 01(వార్త వేదిక సూర్య):**
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం లో రాచ కాలువ సమస్య ను పరిష్కరించాలని, డి వై ఎఫ్ ఐ & ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేసారు. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. రాచకాలువ లో మురుగు నీరు నిలిచి, దుర్గంధం తో చుట్టూ పక్కన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. నీరు ఎటు వెళ్లకపోవ టంతో పందులు, కుక్కలు అందులోనే బోర్లాడుతున్నాయి. నిత్యం ఈ కాలని ప్రజలు పందులు, దోమలు, ఈగల వల్ల విష జ్వరాలు బారిన పడుతున్నారు. గతం లో కలెక్టర్ గౌరవ ఉప్పల్ నుండి ప్రతి కలెక్టర్, స్థానిక ఎంమ్మెల్యే వేముల వీరేశం కి, గత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కి వినతి పత్రం ఇచ్చారు.అయినా ఎటువంటి మార్పు లేదు.దీని వల్లనా కాలనీ ప్రజలకు అనేక రకాల రోగాల



బారిన పడి ఆర్థికంగా మరియు ఆరోగ్య పరంగా దెబ్బ తింటున్నారు. వెంటనే రాచకాలువ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ డివిజన్ ఉపాధ్యక్షులు దేశబోయిన నర్సింహా, డి వై ఎఫ్ ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, డి వై ఎఫ్ ఐ మండలం ఉపాధ్యక్షులు కునూరు గణేష్, ఎస్



ఎఫ్ ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్, ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ నాయకులు మంకాల శేఖర్, కూరాకుల బాలు, మేడి మనోజ్, పద్మ, యాదమ్మ, మంజుల, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు ఇంజక్షన్ ఇచ్చి మహిళపై అత్యాచారం చేసి చంపిన నిందితుని కఠినంగా శిక్షించాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రభావతి డిమాండ్.

**నల్లగొండ,జూలై 01(వార్త వేదిక సూర్య):**
గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళపై అత్యంత దారుణంగా ఆర్ఎంపీ మహేష్ గడ్డి మందు ఇంజక్షన్ ఇచ్చి అత్యాచారం చేసి చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మహిళలను మాయ మాటలు చెప్పి లొంగదీసుకుని అలుసుగా భావించి అత్యంత దారుణాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎంపి తన అత్తకు వైద్యం చేస్తానని పేరుతో తోడుగా వచ్చిన మహిళలను కారులో ఎక్కించుకొని చంపి సాక్ష్యం లేకుండా ఎక్కడో పడేయాలని క్రిమినల్ మైండ్ తో వ్యవహరించిన మహేష్ ను అత్యంత



కఠినంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల లోపే నిందితునికి కఠిన కారాగార శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.మహిళలు వృద్ధులు చిన్నారుల పైన ఇలాంటి అఘా యిత్యాలకు పాల్పడుతున్న సంఘ టనలు పెరిగిపోతున్నాయని మద్యం మత్తు పదార్థాలు సేవించడం వలన అనేక దాడులు దౌర్జన్యాలు అత్యాచా రాలు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. క్రిమినల్ నేరస్తులను గుర్తించి పోలీసులు కఠినంగా శిక్షించాలని వారికి సరియగు కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరారు. జ్యోతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని 10 లక్షల పరిహారం ఇవ్వాలని ఐద్వా జిల్లా కమిటీ ధ్వరా కోరారు.

## ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

### -వేంకటేశ్వర స్వామి ధ్వజస్థంభం ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూలై 01(వార్త వేదిక సూర్య):**
ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళ వారం చందంపేట మండలం పోల్య నాయక్ తండాలో వేంకటేశ్వర స్వామి ధ్వజ స్థంభం ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని



సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జర్పుల లోక్య నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్ రెడ్డి, చందంపేట మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాదవరం జనార్ధన్ రావు, రమావత్ మోహన్ కృష్ణ,రమావత్ వెంకట్రామ్, గోసుల శివ,అరేకంటి రాములు, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ బలవద్ది రాజ్,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరం, వడత్య బాలు, జంగయ్య,శ్రీను, సక్య బావోజీ ,శోభన్, కోట్య నాయక్,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ

### విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలి

### అబ్బూరి జయ మాధురి

**దేవరకొండ, జూలై 1(వార్త వేదిక సూర్య):**
విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని శ్రీ వాత్సల్య వల్లి ఫౌండేషన్ ప్రెసిడెంట్ జయ మాధురి అబ్బూరి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ పాఠశాల, కొత్తబావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,వేద పాఠశాలలో వంద మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, నోటుబుక్స్, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ




చేశారు. ఈ సందర్భంగా శ్రీ వాత్సల్య వల్లి ఫౌండేషన్ చైర్మన్ జయ మాధురి మాట్లాడుతూ హైదరాబాద్ లోని సరూర్నగర్ లో ఓల్డ్ ఏజ్ హోం నిర్వహిస్తున్నామని దీంతో పాటు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు మా సంస్థ ద్వారా సేవ చేయాలనే తపనతో విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. త్వరలో కొండమల్లేపల్లిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి. హృతిక్,ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ.రాము,పల్లా తిరుపతిరెడ్డి, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,హెచ్ఎం వెంకట్రెడ్డి, వేరుకొండ చంద్రయ్య, సైదా నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**